# మినీ కథ:

కడపలో దిగేసరికి సాయంత్రం కావొస్తూంది. నేరుగా అమ్మాయి వాళ్ళింటికి పోవడమా లేక లాడ్జింగ్‌లో దిగి, ఉదయాన్నే పోవడమా అని రమణను అడిగాను. ఇప్పుడు వెళ్ళి రేపటివరకు




వాళ్ళను యిబ్బంది పెట్టేకంటే రేపే వెళ్దామని సలహా యిచ్చాడు రమణ. అదీగాక అమ్మాయి నచ్చిందా - లేదా? అనే ప్రశ్నల్తో జాగారం చేయాల్సివస్తుంది. అమ్మాయిని మేము చూడ్డం అలా వుంచి అమ్మాయి వాళ్ళ బంధువుల్తో ఇంటర్వ్యూలు ఎక్కువైపోతాయి. ఎందుకొచ్చిన యిబ్బంది? హాయిగా లాడ్జింగ్‌లో విశ్రాంతి తీసుకొని రేపు వుదయం పోతే సరి అనుకొన్నాను.

ఉదయం చిత్రలో టిఫిను ముగించుకొని. వాచీ చూసుకొంటే తొమ్మిదిన్నర అయింది. ఇక బయల్దేరడం మంచిదని అన్నాడు రమణ. రిక్షా తీసుకొని కో-ఆపరేటివ్ కాలనీ వైపుగా బయల్దేరాము.

అడ్రసు తీసుకొని కాలనీ అంతా దాదాపు తిరిగాము. రిక్షా వాడు యిబ్బంది పడ్తున్నాడు. అతనికి బాడుగ గురించి నచ్చచెప్పే ప్రయత్నంలో పడ్డాం. అరగంట అయింది. వాచీ పది గంటలు చూపిస్తోంది.

మా సంభాషణ విన్నాడు కాబోలు ఆ పెద్ద మనిషి. ప్రక్కగా వచ్చి కూర్చొని. రమణతో మెల్లగా సంభాషణలోకి దిగాడు. మేము వచ్చిన విషయం రాబట్టగలిగాడా పెద్దమనిషి. అంతా విని మేము చూడబోయే అమ్మాయి. వాళ్ళ యింటి చరిత్ర అంతా తనకు తెలుసుననీ ఆ యిల్లుకూడా తెలుసనీ ముఖ్యంగా అమ్మాయి గురించి చెప్పడం మొదలెట్టాడు.

ఆ పెద్దమనిషి అలా మాట్లాడినతర్వాత యింక ఆ అమ్మాయిని చూడాలనిపించలేదు నాకు. నాన్నతో ఈ సంగతి చెప్పి



దసరా పులి

ఫొటో : కె. సత్యనారాయణ ప్రసాద్, నూజివీడు

ఆయన్ను ఈ పెళ్ళి ప్రయత్నాల్నుంచి విరమింపచేయాలనుకొన్నాను.

రమణకంటే ముందుగా నేనే లేచాను. రమణ నన్ను బాధగా చూస్తూ నించోబోతున్నాడు. ఇంతలో పది పన్నెండేళ్ళ అబ్బాయి రివ్వున వచ్చి-ఆ పెద్దమనిషితో యిలా అన్నాడు.

"నాన్నా .... నాన్నా .... అమ్మ నిన్ను పిలుస్తోంది. ఈరోజు అక్కను చూడ్డానికి తిరుపతివాళ్ళు వస్తున్నారుగా" అని ఆ పెద్దమనిషిని తొందరపెట్టున్నాడు.

ఆ పెద్దమనిషి మావంక బిత్తర చూపులు చూస్తూ -"పదరా దరిద్రపు వెధవా!" అంటూ వడివడిగా నడుచుకొంటూ ముందుకు పోయాడు.

నాకు పరిస్థితి అర్థం అయింది. కూతురు కష్టంమీద బతుకుతున్న దౌర్భాగ్యుడైన తండ్రి! జాలి పడాలో, అసహ్యించుకోవాలో అదిమాత్రం అర్థంకాలేదు. అతని సంగతి వదిలేస్తే ఆ అమ్మాయిమీద సానుభూతి కలుగుతోంది. అయితే తండ్రి కష్టంలేని కూతుర్ని పెళ్ళిచేసుకోడం యెట్లా?


## విజ్ఞానవంతులకు మానసిక వ్యాయామం

తప్పక బహుమతిగెలుపొందగలరు. ఉదాహరణ మొత్తం 30

| | | |
|---|---|---|
| 7 | 12 | 11 |
| 14 | 10 | 6 |
| 9 | 8 | 13 |

| | | |
|---|---|---|
| | 14 | |
| | 12 | |
| | 10 | |

ఎంట్రీఫీజు లేదు. మీరు తప్పక ఒక బహుమతి గెలుపొందగలరు. సుమారు ఒక వేయిబహుమతులు పంచబడును. (1) కొత్త మోడలు రాజదూత్ మోటార్ సైకిల్ లేదా టెలివిజన్. 2 వ బహుమతి (2) గ్యారంటీడ్ ఎక్కువ మీడియం వేవ్‌వరల్డ్ సౌండ్‌మార్షల్ ట్రాన్సిస్టర్ ధర 260/- మాత్రమే 3వబహుమతి (3) ఆల్ ఇండియా హెవీడ్యూటీ ట్రాన్సిస్టర్ ధర రు. 185/- బహుమతులు సగం ధరపై ఇవ్వబడును. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది. నిలువుగా అడ్డముగా అయిమూలగా ఎటుకూడినా మొత్తం 36 వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి ఖాళీలను పూరించండి. గెలుపొందినవారు వారు గెలుపొందిన బహుమతులకు పోస్టేజి ప్యాకింగ్ మరియు లైసెన్సు ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేదా ఇంగ్లీషులో పంపుతూ ఫలితంకొరకు 40 పైసల స్టాంపులు పంపండి. ఆఖరి తేదీ: 15-11-78

*SADHNA ENTERPRISES*
*Gandhi Nagar, Delhi - 110031*